చికిత్సపొందుతూ ప్రజల గురించే ఆలోచన

ఆస్పత్రిలోనూ పలు దరఖాస్తులపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సంతకాలు

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులపై సంతకాలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

జనగామ, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తన నియోజకవర్గ ప్రజల గురించే ఆలోచిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కష్ట, సుఖాలలో పాలు పంచుకుంటుంటారు. ప్రజల ఆరోగ్యం, అవసరాలు తెలిసిన పల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కూడా గురువారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులపై సంతకాలు చేస్తున్నారు. ఇది నియోజకవర్గ ప్రజలపై తనకున్న బాధ్యత అని ఇది పలువురు అంటున్నారు. ఎమ్మెల్యే పదవిని ఆర్భాటాలకు కాకుండా ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించే వారు మాత్రమే ఇలా చేస్తారని, ప్రజల కష్టాల్లో తోడుగా నిలబడటమేనని మరోసారి నిరూపించారని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు.

ఎమ్మెల్యే పల్లాకు మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పల్లా యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యేలు

జనగామ, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి ప్రస్తుతం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఆస్పత్రిలో కోలుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, కరీంనగర్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డితో కలిసి చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పరామర్శించారు. ఆయన యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది

జనగామ చౌరస్తా, జూన్ 19: జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు ఎంసీహెచ్ (మాతా శిశు సంరక్షణ ఆస్పత్రి)లో విధులు నిర్వర్తిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు సీఐటీయూ ఆధ్వర్యంలో పలువురు సిబ్బంది వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు మాట్లాడుతూ పేషెంట్ కేర్, సెక్యూరిటీ, శానిటేషన్, కేర్ టేకర్‌గా పనిచేస్తున్న సిబ్బందికి మెడికల్ కళాశాలలో ఏడు నెలలుగా, ఎంసీహెచ్‌లో మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వైద్యారోగ్యశాఖలో కీలకంగా పనిచేస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయడం లేదంటే ఆ శాఖపై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతోందని విమర్శించారు. ఏడు నెలలుగా కార్మికుల ఖాతాలో పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు జమ కావడం లేదని తెలిపారు. ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామ్‌దయాకర్, రేష్మ, స్వామి, రఘు, కరుణాకర్, స్నప్న, భారతి, ప్రశాంత్, గణేశ్, రాజు, గణేశ్, బాలస్వామి, సాయినాథ్, స్వరూప, అనిత, నాగమణి, కల్యాణి, అఖిల, మంజుల, పుష్పలత, సందీప్, శేఖర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

★ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10th, ఇంటర్, డిగ్రీ పాసైనవారు అర్హులు. ఆకర్షణీయమైన జీతం రూం+భోజనం ఫ్రీ, ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 7337378927, 7842425065.
NTW-337101

BUSINESS OFFER

★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

CHANGE OF NAME

I, NANEVENI SWARUPA, D/o. RAJU R/o H.No. 5-12/A, Roheer Village, Eturnagaram Mandal, Mulugu Dist.-506165. Solemnly declared that I have changed my name from KAGITHA SARITHA, W/o. MOGALI to NANEVENI SWARUPA, D/o. RAJU for all future purposes.

CHANGE OF NAME

★I, Fathima Begum, W/o. Mohammed Akheel Ahmed, R/o: H.No. 11-23-2192, Teachers Colony, LB Nagar, Warangal Dist-506002, T.G. Have Changed my Minor Daughter name from AYESHA HIBA to AYESHA HUDA D/o. MOHAMMED AKHEEL AHMED for all future purposes.
NTW-000

★I, MOHAMMADI BEGUM W/o MOHAMMED SALEEM R/o 15-4-479, Papaiahpet Chaman, Warangal-506002. Solemnly declared that I have changed my name from MAHAMMADI BEGUM to MOHAMMADI BEGUM for all future purposes.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సాగులో ఉన్నా.. 'రైతు భరోసా' రాలే..

- సర్వేలో ఏఈవోల నిర్లక్ష్యం
- సాగు చేయలేదని నమోదు
- ఖాతాల్లో జమ కాని పైసలు
- జమ అయినట్లు సెల్లుకు మెసేజ్‌లు
- లబోదిబోమంటున్న అన్నదాతలు

పాలకుర్తి, జూన్ 19: వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారింది. పంటల సర్వే చేసిన ఏఈఓలు వారిని ఆగం చేస్తున్నారు. తాము వ్యవసాయ భూమి సాగు చేసుకుంటున్నా ఏఈవోలు తప్పుగా నమోదు చేయడంతో రైతుభరోసా డబ్బులు పడలేదని పాలకుర్తి మండలంతో సహా జనగామ జిల్లా వ్యాప్తంగా చాలామంది అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. మరోవైపు రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ అయ్యాయంటూ సెల్‌ఫోన్‌కు మెసేజ్‌లు రాగా, బ్యాంకుకు వెళ్లి ఖాతా బ్యాలెన్స్ పరిశీలిస్తే పడలేదని చెబుతున్నట్లు వాపోతున్నారు. దీంతో అన్నదాతలు రైతువేదికలు, వ్యవసాయశాఖ అధికారుల వద్దకు పరుగులు పెడుతున్నారు. మెసేజ్‌లు వచ్చినప్పటికీ రైతుభరోసా డబ్బులు వెంటనే ఖాతాల్లో జమ కావని, వారం రోజుల్లో పడతాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. కాగా, ఈ విషయాలను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా దృష్టికి తీసుకెళ్లగా ఈ సమస్య ఇంతవరకు తన దృష్టికి రాలేదని, సాగులో ఉన్నా రైతు భరోసా డబ్బులు ఆయా రైతులకు ఎందుకు రాలేదో డీఏఓను తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు.

సాగు చేసుకుంటున్నా..

నాకు ఊహ తెలిసినప్పటి నుంచి వ్యవసాయం చేస్తున్న. నాకు వల్మిడిలోని 514సీ సర్వే నంబర్‌లో రెండెకరాల 31గుంటల వ్యవసాయ భూమి ఉంది. యాసంగి కూడా వరి సాగు చేసిన. వడ్లు పండించిన. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి మొన్నటి వరకు రైతుబంధు పైసలు పడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా డబ్బులు పడ్డాయేమోనని బ్యాంకుకు వెళ్లి ఖాతా చూడగా పడలేదు. ఎందుకని మండల వ్యవసాయ శాఖ అధికారిని అడిగిన. నువ్వు వ్యవసాయం చేయడం లేదని, ఏ పంట పండించలేదని, అందుకే రైతు భరోసా పైసలు పడలేదని చెప్పాడు. నేను వ్యవసాయం చేయకపోవడం ఏమిటని, నేను సాగులో ఉన్నా రైతుభరోసా వేయరా? అని ప్రశ్నించా. వ్యవసాయ శాఖ అధికారులు నాతో వల్మిడికి వచ్చి నా పొలాన్ని చూడాలి. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే నాకు రైతుభరోసా డబ్బులు పడలేదు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు గిన్ని కీరి కిరీలు ఉండేవి కావు. కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించి రైతుభరోసా డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం వహించిన వ్యవసాయశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి.

– దండెంపెల్లి చిన్న సోమయ్య, రైతు, వల్మిడి

గిదేం పాలనో.. ఏం ప్రభుత్వమో!

'రైతు భరోసా' పైసలు పడ్డాయని సెల్‌ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. పాలకుర్తిలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు వెళ్లి ఖాతా చెక్ చేయించాను. పడలేదని బ్యాంక్ అధికారులు చెప్పారు. మెసేజ్ వచ్చినంక రైతుభరోసా డబ్బులు ఎందుకు పడలేదని పాలకుర్తి రైతువేదిక వద్దకు వెళ్లి మండల వ్యవసాయ శాఖ అధికారిని అడిగిన. ఖాతాలో డబ్బులు పడ్డాయని చెప్పాడు. నాకు రెండెకరాల 10 గుంటల భూమి ఉందని, పడలేదు సార్ అని చెప్పిన. వారం రోజుల్లో పడతాయని చెప్పాడు. మెసేజ్ వచ్చినా డబ్బులు పడలేదు. గిదేం పాలనో.. ఏం ప్రభుత్వమో!

– గాదరి రాంచంద్రయ్య, రైతు, ఈరవెన్ను

అతివలకు అండగా ఇందిరా మహిళా శక్తి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా
- బచ్చన్నపేటలో వనిత టీ స్టాల్ ప్రారంభం

బచ్చన్నపేటలో టీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

బచ్చన్నపేట, జూన్ 19 : అతివలకు అండగా 'ఇందిరా మహిళా శక్తి' నిలుస్తుందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్‌ను స్టాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన మహిళలకు ఇందిరాశక్తి ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు అందించి, ప్రణాళికతో మార్కెట్ డిమాండ్‌ను అనుసరించి సభ్యులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా వ్యాపారం పెంచుకోవాలని, నాణ్యమైన వస్తువులను విక్రయించాలన్నారు. అనంతరం టీ స్టాల్‌లో అందరికీ ఆర్డర్ చేసి ఆ బిల్లు మొత్తాన్ని కలెక్టర్ స్టాల్ యజమాని రేణుకకు చెల్లించారు. ఈ కార్యక్రమంలో జేసీ పింకేశ్‌కుమార్, డీఆర్‌డీవో వసంత, మండల ప్రత్యేకాధికారి రామారావునాయక్, అదనపు డీఆర్‌డీవో నూరోద్దీన్, ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, తహసీల్దార్ ఫణికిశోర్, డీపీఆర్‌వో పల్లవి, ఏపీవో కృష్ణ, సీసీలు విజయలక్ష్మి, నర్సింహులు, తిరుమల, ఏఈ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

లక్ష్మాపూర్‌లో రైతు సదస్సు

మండలంలోని లక్ష్మాపూర్‌లో గురువారం రైతు సదస్సు నిర్వహించారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరై అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రైతు సదస్సులు వేదికలు అవుతాయని లిపారు. ప్రతి దరఖాస్తుకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని,రిజిస్టర్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలన్నారు. సమస్యలవారీగా అర్జీలను విభజిస్తూ రికార్డుల్లో పక్కాగా పొందు పరచాలన్నారు. రెవెన్యూ సదస్సుల తర్వాత క్షేత్ర స్థాయిలో విచారణ జరపాలన్నారు. కాగా, గ్రామానికి చెందిన మహిళా నూకల సాత్విక పేరు సవరణ కోసం దరఖాస్తు చేసుకోగా వెంటనే తహసీల్దార్ స్థాయిలో భూభారతిలో సవరించారు. తహసీల్దార్ ఫణికిశోర్, ఆర్ఐలు వంశీకృష్ణ, మునావర్, సిబ్బంది యాకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకుస్థాపనలు ఎన్నికల స్టంటే..

బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు సతీశ్ గౌడ్

కొడకండ్ల, జూన్ 19: పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ ప్రజలకు యశస్వినీరెడ్డి చేసిందేమీ లేదని, 2023కు ముందు కేటాయించిన పనులు ప్రారంభించడం తప్ప ఇప్పటివరకు రూపాయి పని చేయలేదని, ప్రస్తుతం చేస్తున్న శంకుస్థాపనలు ఎన్నికల స్టంటే అని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు, పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ దేశగాని సతీశ్ గురువారం ఓ ప్రకటనలో విమర్శించారు. హంగు ఆర్భాటం చేయడం కాంగ్రెస్ పార్టీకి వారికి వెన్నతో పెట్టిన విద్య అని, కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అందరికీ న్యాయం జరిగేలా డ్రా పద్ధతిలో లబ్ధిదారులను గుర్తిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ కమిటీలను నియమించి, ఆ పార్టీ నాయకులకే ఇచ్చిందని విమర్శించారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి 19 నెలలుగా పైసా పనిచేయలేదని, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే సమయంలో శంకుస్థాపనలు అంటూ కొత్త స్టంట్స్ మొదలు పెట్టారని తెలిపారు.

'పల్లా' కోలుకోవాలని సిద్దులగుట్టలో పూజలు

పూజలు చేసిన మహేశ్

బచ్చన్నపేట, జూన్ 19 : జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ గురువారం బీఆర్ఎస్ లక్ష్మాపూర్ గ్రామ అధ్యక్షుడు పిడుగు మహేశ్ కొడవటూరు గుట్టలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వయంభూ సిద్దేశ్వరుడికి కొబ్బరికాయలు కొట్టి అర్చనలు, అభిషేకాలు జరిపించారు. ఆలయ ప్రధాన పూజారి ఓంనమశ్శివాయ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని స్వామివారిని వేడుకున్నారు. త్వరగా కోలుకోగానే మళ్లీ మొక్కులు చెల్లించుకుంటానని తెలిపారు.

రేపు అంతర్జాతీయ యోగా డే వేడుకలు

జనగామ చౌరస్తా, జూన్ 19: అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) సందర్భంగా జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో శనివారం ఉదయం 7 గంటలకు యోగా వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యోగా ఆసనాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. పాల్గొనే విద్యార్థులు, యువకులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు యోగా చేసేందుకు సౌకర్యంగా ఉండేలా తెలుపు టీ షర్ట్, తెలుపు రంగు ప్యాంట్ ధరించాలని కలెక్టర్ సూచించారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు ఘన సన్మానం

శివునిపల్లి జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థుల కమిటీ

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 19 : మండలంలోని శివునిపల్లి జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను గురువారం పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు బీ అక్షిత, కే రమ్యశ్రీ, ఎండీ హసీనా, కే స్పందన, ఎం రూప, జీ అక్షయ్, జీ మేఘనకు రూ.16వేల నగదు పురస్కారం అందించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో జీ కొమురయ్య మాట్లాడుతూ పదిలో వంద శాతం ఫలితాల కోసం కృషిచేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రభుత్వపాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని, నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈసారి విద్యార్థులు కూడా ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు. హెచ్ఎం కే.రమేశ్, పూర్వ విద్యార్థుల కమిటీ నాయకులు నాగబండి వెంకట్రాంనర్సయ్య, యంజాల ప్రభాకర్, పాలకుర్తి సోమశేఖర్, వి.తిరుమల శ్రీనివాస్, ఎండీ దస్తగిరి, పాఠశాల కమిటీ చైర్మన్ జి.రాధిక, ఫిజికల్ డైరెక్టర్ కొండ రవి పాల్గొన్నారు.

బచ్చన్నపేట కాంగ్రెస్‌లో భగ్గమన్న విభేదాలు

- మండల అధ్యక్షుడు ఒకవైపు, సీనియర్ నేతలు మరోవైపు
- అధ్యక్షుడిని పంపేసి రాహుల్‌గాంధీ బర్త్ డే వేడుకలు చేసిన సీనియర్లు

బచ్చన్నపేట, జూన్ 19 : కాంగ్రెస్ పార్టీ మండల శాఖలో విభేదాలు భగ్గుమన్నాయి. ఆ పార్టీలో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు పరస్పర విమర్శలు, ఆరోపణలు చేసుకున్నారు. గురువారం కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో సీనియర్ నాయకులు ఆల్వాల ఎల్లయ్య, నల్లగోని బాలకిషన్ గౌడ్, జంగిటి విద్యానాథ్, మహాత్మాచారి, గుర్రపు బాలరాజు సహ వందలాది మంది ఓవైపు కేక్ కట్ చేయాలని ప్రయత్నిస్తుండగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి చేరుకోగానే సీనియర్ నాయకులు అతడిని దూషించి అక్కడి నుంచి వెళ్లగొట్టారు. అతడు ఉంటే కేక్ కట్ చేసేది లేదని బైఠాయించారు. అతడు ఎక్కడికి వస్తే అక్కడి నుంచి పంపేశారు. దీంతో అతడు తన అనుయాయులతో కలిసి కేక్ కట్ చేసి వెళ్లిపోయారు. ఎస్సై హమీద్ చేరుకొని రెండు వర్గాలను శాంతింపజేశారు. కాగా జిల్లా నాయకుల సూచన మేరకే బాల్‌రెడ్డిపై తిరుగుబావుటా ఎగురవేసినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ విభేదాలు భగ్గుమన్నాయి. కాగా కొద్ది రోజులుగా మండల అధ్యక్షుడిపై పార్టీ అధిష్టానం కూడా గుర్రుగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

'రైతు భరోసా' దరఖాస్తుకు నేడు చివరి తేదీ

దేవరుప్పుల/ జఫర్‌గఢ్, జూన్ 19 : కొత్తగా భూములు పట్టా చేసుకున్న రైతులు 'రైతు భరోసా' డబ్బులు పొందేందుకు శుక్రవారంలోగా తమ దరఖాస్తులు ఏఈవోలకు అందజేయాలని దేవరుప్పుల, జఫర్‌గఢ్ మండలాల వ్యవసాయాధికారులు బజ్జూరి దివ్య, కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 5 తేదీ వరకు భూములు కొన్న రైతులకు ఈ అవకాశం ఉందని పేర్కొన్నారు. వీరంతా రైతుభరోసా దరఖాస్తు ఫారం నింపి దానికి పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్, బ్యాంకు అకౌంట్ పుస్తకం జిరాక్స్‌లు జత చేసి స్థానిక ఏఈఓకు అందజేయాలని వారు సూచించారు. రైతుభరోసా పథకంలో గతంలో డబ్బులు వచ్చిన రైతులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

జనగామ చౌరస్తా, జూన్ 19: విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని న్యాయ సేవాధికార సంస్థ జనగామ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీమ్–2025పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్జి హాజరై మాట్లాడుతూ చిన్నపిల్లలు తినే చాక్లెట్లు, బిస్కెట్లలో మాదక ద్రవ్యాలను కలిపి విక్రయించడంపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సెల్‌ఫోన్‌కు బానిసలు కావొద్దన్నారు. క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎంఈవో శంకర్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో కుమారుడిని చేర్పించిన హెచ్ఎం కృష్ణ

ప్రభుత్వ పాఠశాలలో కుమారుడిని చేర్పించిన హెచ్ఎం

జనగామ రూరల్, జూన్ 19: మండలంలోని పసరమడ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రధానోపాధ్యాయుడు బండ కృష్ణ కుమారుడిని తాను విధులు నిర్వర్తిస్తున్న పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. గురువారం కుమారుడు బండ గరుడస్కందను ఒకటో తరగతిలో అడ్మిషన్ తీసుకున్నారు. దీంతో ఆయనను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సూదగాని రాధిక, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయానికి దారి మూసివేత

బచ్చన్నపేట, జూన్ 19 : మండలంలోని సాల్వాపూర్‌లో ఏళ్లుగా పోచమ్మ ఆలయానికి ఉన్న దారిని కొందరు మూసివేయగా భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈనెల 11న గ్రామ పెద్దల సమక్షంలో దారి ఇవ్వాలని కోరినప్పటికీ, దారికి అడ్డంగా కనీలు నాటారని తెలిపారు.

విద్యార్థి దశ నుంచే పొదుపుపై అవగాహన ఉండాలి

విద్యార్థులకు కిడ్డీ బ్యాంకులు అందించిన కల్యాణి – కల్యాణ్ దంపతులు

దేవరుప్పుల, జూన్ 19: విద్యార్థి దశ నుంచే పొదుపుపై అవగాహన ఉండాలని హనుమకొండకు చెందిన కల్యాణి – కల్యాణ్ దంపతులు అన్నారు. కామారెడ్డి గూడెం ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో వీరు తమ కుమార్తె లక్ష్మీచంద్రలేఖ బర్త్ డే సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులందరికీ రుచికరమైన భోజనాన్ని అందించి, వారికి కిడ్డీ బ్యాంకులు, కాఫీ కప్పులు, బిస్కెట్లు, చాక్లెట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో చదువుతోపాటు సంస్కారం, మానవ విలువలు, పొదుపు నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా జీవితంలో స్థిరపడాలన్నా, కుటుంబం ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నా డబ్బులు పొదుపుగా వాడాలన్నారు. చిన్నప్పటి నుంచి డబ్బుల విలువ తెలవాలని, డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయడం, దుబారా ఖర్చులు పెట్టడం మాని, తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీని కిడ్డీ బ్యాంకుల్లో దాచుకోవాలన్నారు. వీటిని చదువుపై ఖర్చు చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌జీ, నిహారిక, మాధవి, లక్ష్మణ్ రావు, అరుణ, అన్వర్ సుల్తానా, శోభారాణి ఉన్నారు.

భూగర్భ జలాల పెంపు కోసం కృషిచేయాలి

కేంద్ర జల శక్తి అభియాన్ శాస్త్రవేత్త వెంకటగిరిని సన్మానిస్తున్న అధికారులు

చిల్పూరు, జూన్ 19 : భూగర్భ జలాలు పెంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర జలశక్తి అభియాన్ శాస్త్రవేత్త వెంకటగిరి అన్నారు. మండలంలోని నష్కల్‌లో గురువారం ఆయన పలు వార్డుల్లో పర్యటించారు. ప్రతి ఇంట్లో వాడిన నీళ్లు వృథాగా పోకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. ఈజీఎస్ అధికారులు గ్రామాల్లో ఇంకుడు గుంతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఆయనను సన్మానించారు. ఎంపీడీవో శంకర్‌నాయక్, ఈసీ కిరణ్‌కుమార్, ఏపీవో మోహన్‌రావు, టీఏ చేరాలు, పంచాయతీ కార్యదర్శి స్నేహ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నంబర్లు ఇవ్వాలి

జనగామ చౌరస్తా, జూన్ 19: పట్టణంలోని 3వ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట 3వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల శేఖర్ మాట్లాడుతూ జనగామ పట్టణంలోని 1,144 మంది నిరుపేదలకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 3వ విడతలో ఇళ్ల స్థలాలు ఇచ్చిందని తెలిపారు. ఆ స్థలంలో అనేక ఇబ్బ